

మనం

విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

బుధవారం | 9 | అక్టోబర్ | 2024 పేజీలు: 5

# విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం

**మధ్యాహ్న భోజన పథకం సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**మెనూపై పిల్లల అభిప్రాయం తీసుకోవాలని, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశాలు**



విశాఖపట్టణం అక్టోబరు 08 మనం న్యూస్

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం పెట్టాలని, వారు ఇష్టపడి తినేలా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు, నిర్వహణ తీరుపై మంగళవారం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకాన్ని మరింత పక్కాగా అమలు చేయాలని, మెనూ విషయంలో పిల్లల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని హితవు పలికారు.సమావేశంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ జిల్లాలో పథకం అమలు గురించి వివరాలు వెల్లడించారు. 581 పాఠశాలల్లో పథకం అమలవుతుందని, వాటిలో 315 పాఠశాలలకు అక్షయ పాత్ర, మరొక 266 పాఠశాలలకు కుకింగ్ ఏజీన్సీ ద్వారా ఆహారం అందిస్తున్నామని వివరించారు. 97.5 శాతం ఫలితాలను సాధిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడొద్దని,పరిమాణం తగ్గించవద్దని అధికారులకు సూచించారు. పోషకాలతో కూడిన ఆహారం మెనూ ప్రకారం అందజేయాలని చెప్పారు. ఉదయాన్నే తప్పకుండా రాగిజావ అందజేయాలని, మధ్యాహ్నం

..మిగతా 2లో

# తూతూ మంత్రంగా తొలగింపు చర్యలు

**జోన్ -2 టౌన్ ప్లానింగ్ అధికారుల స్వామి భక్తి**

**అనధికార నిర్మాణం వెనుక టిడిపి మాజీ కార్పొరేటర్ హస్తం**

**అధికార పార్టీ వత్తిళ్లకు తలొగ్గిన అధికారులు**

2



# విశాఖలో టౌన్ ప్లానింగ్ ఊగిసలాట



**ఒక అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కు..**

**శాంతి ఆశ్రమం భూముల్లో పెట్రోల్ బంక్ భవనం కూల్చివేత ప్రారంభం**

**అక్రమ కట్టడాలపై జీవీఎంసీకి ఫిర్యాదు**

విశాఖపట్నం అక్టోబర్ 8 మనం న్యూస్: విశాఖ శాంతి ఆశ్రమం భూముల్లో అక్రమంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ భవనాన్ని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు. ఈ భూములు అన్నింటిని ఖాళీ చేసి శాంతి ఆశ్రమానికి అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన తర్వాత కూడా కాంక్రీట్ స్లాబ్ వేయడంపై టౌన్ ప్లానింగ్ చర్యలు చేపట్టింది. మహావిశాఖనగరపాలకసంస్థ వార్డు నెం:19 లోని శ్రీ శాంతి ఆశ్రమంనకు సంబంధించిన భూములను ఆశ్రమానికి అప్పగించాలంటూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా అక్కడ కట్టడాలకు జీవీఎంసీ అనుమతించడాన్ని జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్

..మిగతా 2లో



# పోలవరం విలీన మండలాల ప్రజలకు ఆర్థిక సాయం అందించాలి

**ఎమ్మెల్యే శిరీష విజయ్ భాస్కర్**

చింతూరు మనం న్యూస్ అక్టోబర్8:రంపచోడవరం గౌ. ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి , తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ ఈరోజు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కలిశారు. గోదావరి శబరి నదులు వర్షాల కారణంగా ముప్పునకు గురి చేసిన విలీన మండలాల ప్రజలకు రూ.10,000 ఆర్థిక సాయం మరియు రూ.4800 జీవన భృతి ప్రభుత్వం అందించిన విషయం తెలిసినదే. అయితే, కొన్ని వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఈ సాయం అందకపోవడంతో ఆ కుటుంబాలకు కూడా తక్షణ సాయం అందించాలని వారు కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే శిరీష విజయ్ భాస్కర్ దంపతులు ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను కూడా కలెక్టర్ గారికి వివరించారు. కలెక్టర్ దినేష్ కుమార్ గారు సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న విలీన మండలాల ప్రజలు , కోటమి నాయకులు, చింతూరు టిడిపి మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి ఎమ్మెల్యే శిరీష దేవికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశరు

# విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం

మొదటి పేజీ తరువాయి...

ఇంటర్వెల్ తర్వాత చిక్కీ ఇవ్వాలని సూచించారు. రోజుకొక మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని,పిల్లలు ఆహారాన్ని వృథా చేయకుండా పీఈటీలు దగ్గరుండి పర్యవేక్షించాలని చెప్పారు.ఆహారం వండే పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు,స్పెషల్ అధికారులు, తనిఖీ బృందాల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని నిర్వహణ లోపాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు.ఆహారం తయారు చేసే ఏజేన్సీలకు నాణ్యమైన సరకులు అందజేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.కిచెన్ గార్డెన్ విధానాన్ని ప్రోత్సహించాలని,విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ టెస్టులు తరచూ చేయాలని సూచించారు.సమావేశంలో డీఈవో ఎల్. చంద్రకళ,జడ్పీ సీఈవో నారాయణమూర్తి,ఐసీడీఎస్ పీడీ జయదేవి,సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు,డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 న మండల స్థాయి కోలాటం పోటీలు



భీమునిపట్నం, అక్టోబర్ 8, మనం న్యూస్: మండల స్థాయి కోలాటం పోటీలు ఈ నెల 10 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణం లో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ హనుమంతరావు ఒక ప్రకటన లో తెలియచేసారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గంటా నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో దసరా సందర్భంగా కోలాటం పోటీలును నియోజకవర్గం స్థాయిలో నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు అధ్వర్యంలో నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమములో భాగముగా, భీమునిపట్నం మండల పరిధిలో గల అన్ని గ్రామ పంచాయితీలలో ఉన్న కోలాటం కళాకారులు ఈ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కబాడీ పోటీలో కేజీబివి విద్యార్థిని ప్రతిభ

భీమునిపట్నం, అక్టోబర్ 8, మనం న్యూస్: రాష్ట్ర స్థాయి కబాడీ పోటీలో కేజీబివి లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కే. దీపిక ప్రతిభ కనబర్చింది. శ్రీకాకుళం జిల్లా కేశవరావు పేట లో రాష్ట్ర స్థాయిలో అండర్ -19 కబాడీ పోటీలు జరగగా జిల్లా స్థాయి టీమ్ కు ప్రథమ స్థానం లభించగా అందులో దీపిక టీం సభ్యురాలు గా ఉంది. ఈ సందర్భంగా డీఈఓ చంద్రకళ, జీసీడివో కలేషా బేగం, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ రవణమ్మ, ప్రిన్సిపాల్ గంగా కుమారిలు దీపిక, పిఈటి వరలక్ష్మి లకు అభినందనలు తెలియజేశారు.



# విశాఖలో టౌన్ ప్లానింగ్ ఊగిసలాట

మొదటి పేజీ తరువాయి...



ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

శ్రీ శాంతి ఆశ్రమంనకు సంభందించిన భూములను కొందరు ప్రవేట్ వ్యక్తులు యోగాశ్రమం అనే పేరుతొ తమ చేతుల్లోకి తీసుకొని అందులో వైజాగ్ డ్రైవ్ ఇన్ హొటల్ పేరుతొ ఫుడ్ కోర్టు రెస్టారెంట్లు, షెడ్లు, ప్రైవేటు వాహనాల పార్కింగ్, క్రికెట్ కోచింగ్ షెడ్డు,జిమ్, ఆటోమొబైల్ షెడ్లు , పెట్రోలు బంక్ వంటి వాణిజ్య సముదాయాలకు అద్దెలకు ఇచ్చి కోట్లాది రూపాయిలు సంపాదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ వాణిజ్య సముదాయాల నిర్మించిన నిర్మాణాలకు స్థానిక ప్రభుత్వ సంస్థల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మించినా కేవలం ట్రేడ్ లైసన్స్ ఒక్కటే తీసుకోని అక్కడ వాణిజ్య సముదాయాల నిర్వహిస్తున్నా జీవీఎంసీ స్పందించకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. అక్కడితో ఆగకుండా ఇప్పుడు కొత్తగా మరల కాంక్రీట్ స్లాబ్ వేసి కొత్త భవనం నిర్మాణం చేస్తున్నారని ఫోటోలతో ఫిర్యాదు చేశారు. ప్రైవేటు వ్యక్తుల ఆదీనం లోని శ్రీ శాంతిఆశ్రమంనకు సంబదించిన భూములపై ఆశ్రమ నిర్వహాకలు గత నాలుగు దశాబ్దాలు నుండి కోర్టులు ద్వారా న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని ఎట్టకేలకూ సుప్రీం కోర్టు ఆశ్రమానికి అనుకూలంగా తీర్పు నిచ్చి ఈ ఏడాది సెప్టెంబర్ మాసాంతానికి వాణిజ్య సముదాయాలను ఖాళీ చేయమని తీర్పు చెప్పిందని గుర్తు చేశారు.

కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తులు కొత్త కట్టడాలకు యోగాశ్రమం ఆవరణంలో వైజాగ్ డ్రైవ్ ఇన్ హొటల్ వారి ఫుడ్ కోర్టు రెస్టారెంట్ల తో పాటు అక్కడ ఉన్న అన్ని వాణిజ్య సముదాయాలను ఇప్పుడుకొత్తగా కాంక్రీట్ స్లాబ్ వేసి కడుగున్న నిర్మాణాలను తొలగించాలని మూర్తి యాదవ్ కోరారు.

### బంకు నిర్మాణానికి జీవీఎంసీ అనుమతి ఉంది- యజమాని



జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఎలాంటి ఆధారాలు లేకుండా గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదుపై మంగళవారం ఉదయం పెద వాల్తేరు పెట్రోల్ బంక్ వద్ద జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అత్యుత్సాహం చూపించారని పెట్రోల్ బంకు యజమాని ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ అనుమతులు తీసుకొని నిర్మించిన పెట్రోల్ బంకును కూల్చేయడానికి జేసీబీలతో హడావుడి చేశారన్నారు. పీతల మూర్తి ఫిర్యాదు కాపీయే శాసనంగా చర్యలకు ఉపక్రమించడం సరికాదన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పెట్రోల్ బంక్ ని తొలగించే ప్రయత్నం చేశారు. నోటీస్ ఇవ్వకుండా బంకు కూల్చివేతకు వచ్చిన జీవీఎం సిబ్బందికి అక్కడ ఉన్న బంకు యజమాని సిద్ధార్థ కూల్చివేతల ఆర్డర్ చూపించమని నిలదీశారు. మూర్తి యాదవ్ ఫిర్యాదు చేస్తే నిజానిజాలు తెలుసుకోకుండా ఎలా వచ్చారని ఆయన వారిని ప్రశ్నించారు. శాంతి ఆశ్రమానికి తన స్థలానికి సంబంధమే లేదని యజమాని స్పష్టం చేశారు. 2006లో బంకు నిర్మాణానికి జీవీఎంసీ అనుమతులు ఇచ్చిందని ప్లాన్ కాపీని ఆయన అధికారులకు చూపించారు. మూర్తి యాదవ్ కి ఇక్కడ ఉన్న సైట్ కి సంబంధం ఏంటి అని ప్రశ్నించారు. తన స్థలం శాంతి ఆశ్రమానిది అయితే వాళ్లే వచ్చేవారని, మూర్తి యాదవ్ ఎవరు కంప్లైంట్ చేయడానికి అని మండిపడ్డారు. రాజకీయ నాయకులు ప్రజలకు మంచి చేయాలే కానీ దుఃఖ పెట్టకూడదని హితవు పలికారు. తన స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు, ప్లాన్ అప్రూవల్సు అన్ని ఉన్నాయని, మూర్తి యాదవ్ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో తీసుకొని రమ్మని సమాధానం చెప్తానని ఆయన అక్కడికి వచ్చిన మీడియా ముందు సవాలు చేశారు. దీంతో పెట్రోల్ బంక్ ముందు భాగం కొంత తొలగించి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్కడ నుంచి పలాయినం చిత్తగించారు.

# తూతూ మంత్రంగా తొలగింపు చర్యలు

### జోన్ -2 టౌన్ ప్లానింగ్ అధికారుల స్వామి భక్తి

### అనధికార నిర్మాణం వెనుక టిడిపి మాజీ కార్పొరేటర్ హస్తం

### అధికార పార్టీ వత్తిళ్లకు తలొగ్గిన అధికారులు

మధురవాడ అక్టోబరు 08 మనం న్యూస్ : జివిఎంసి ఆరో వార్డు పరిధి మధురవాడ జోన్ టూ జోనల్ కార్యాలయనికి కుతవేటు దూరంలో టిడిఆర్ అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన అదనపు అంతస్థును నిర్మాణం చేపడుతున్నారు. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని జీవీఎంసీ జోన్ 2 టౌన్ ప్లానింగ్ సిబ్బంది మంగళవారం నాడు తూతు మంత్రంగా తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ అనధికార నిర్మాణం వెనక టిడిపి మాజీ కార్పొరేటర్ ఒత్తిళ్ళతో జీవీఎంసీ జోన్ టు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనధికార నిర్మాణం తొలగింపు పై స్వామి భక్తి చాటుకున్నారు. మధురవాడలో ఒ సెంటు భూమిలో అనుమతులు లేకుండా ఇళ్ళు కట్టుకుంటే అధికారులు వువ్వేత్తున సంఘటన స్థలానికి చేరుకొని స్పాట్ ఫైన్లు వేస్తూ నిర్మాణ పనులు నిలిపి వేస్తారు. మరి అటువంటిది జోనల్ కార్యాలయానికి కూతవేటి దూరంలో యదేచ్ఛగా అనధికారి నిర్మాణం చేపడుతున్న సరి టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడలేకపోయారు.వల్లి నగర్ లో నిర్మాణం చేపడుతున్న భవనానికి అదనపు అంతస్తులు ఎటువంటి టీడీఆర్ అనుమతులు లేవని దీనిపై చర్యలు తీసుకోవాలని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు అనధికారి నిర్మాణాలపై నోరు మెదపలేదు. చివరగా అనాధికార అదనపు అంతస్తు తొలగింపు చర్యలకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పూనుకున్నారు. కానీతొలగింపు చర్యలు తూతూ మంత్రంగా మామా అనిపించేసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతులు దులిపేసుకున్నారు. లక్షల్లో జీవీఎంసీ ఆదాయానికి గండి కొట్టిస్తున్న ఇటువంటి అనాధికారి నిర్మాణాలపై జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారించి పూర్తిస్థాయిలో తొలగింపు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# రంపచోడవరాని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

## జాతీయ ఆదివాసీ క్రైస్తవ పాస్టర్స్ ఐక్యవేదిక డిమాండ్



ఎటపాక: అక్టోబర్ 8 మనం న్యూస్ :ముంపు మండలాలను కలుపుతూ రంపచోడవరాని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి అని జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముంపు మండలాలను కలుపుతూ రంపచోడవరాని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వడం జరిగిందని,ఇప్పుడు రాజమండ్రి కలుపుతూ నర్సీపట్నం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, దీనిపై రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష దేవి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి రంపచోడవరాని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని క్రైస్తవ సంఘాలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.దాంతోపాటు పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపు మండలాల్లో చాలా గ్రామాలు వర్షాకాలం వరదలో చిక్కుకుపోతున్నాయని,గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కావున ముంపుకు గురవుతున్న గ్రామాలకు ఆర్ అండ్ ఆర్,భూ ప్యాకేజీలను,పునరావాసం కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక చింతూరు డివిజన్ చైర్మన్ ఉయిక పీటర్ సింగయ్య దొర,చింతూరు డివిజన్ సెక్రటరీ వాడే రాంబాబు దొర,పాస్టర్ జలకం బీమయ్య దొర పాస్టర్ ఇర్ప రామయ్య ఇర్ప యేసుబాబు రెవ పాస్టర్ కె కృపారావు డివిజన్ అధ్యక్షులు పాస్టర్ ముర్రం సత్యనారాయణ నాలుగు మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు కోరారు.

# గీతం సైన్స్ డీన్‌కు ప్రతిష్టాత్మక ఐజియు అవార్డు



మధురవాడ అక్టోబరు 8 మనం న్యూస్ : ప్రఖ్యాత భూభౌతిక శాస్త్రవేత్తలకు ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ (ఐజియు) ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక "హరినారాయన్ లైఫ్ టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు 2024" కు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ ఎంపికయ్యారు. మెరైన్ జియోఫిజిక్స్‌లో జరిపిన విశిష్ట పరిశోధనలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు జాతీయ స్థాయి సెలక్షన్ కమిటి ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్‌లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో జరగనున్న ఐజియు 61వ వార్షిక సమావేశాలలో ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేయనున్నారు. సముద్ర శాస్త్ర అధ్యయనాలలో 42 సంవత్సరాల సుధీర్ఘ బోధన, పరిశోధన అనుభవం గల ప్రొఫెసర్ కృష్ణ అకాడమి ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి (గోవా)లలో పనిచేశారు. అలాగే ప్రఖ్యాత సంస్థలైన ఓఎన్‌జిసి, గెయిల్, డిజిహెచ్ లకు హైడ్రోకార్బన్ నిల్వలను వెలికి తీయడంలో శాస్త్రీయ సహకారం అందించారు. ప్రొఫెసర్ కృష్ణ చేసిన సేవలకు గుర్తిపుగా ప్రతిష్టాత్మక శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డుతో పాటు జెసి బోస్ నేషనల్ ఫెలోషిప్‌లను అందుకున్నారు. ఐజియు అవార్డుకు ఎంపిక కావడం పట్ల ప్రొఫెసర్ కృష్ణ స్పందిస్తూ భవిష్యత్తులో శాస్త్ర విజ్ఞానాన్ని మరింతగా విస్తరించడానికి ప్రోత్సాహకరంగా ఈ అవార్డు ఉపయోగపడుతుందన్నారు. కాగా ప్రొఫెసర్ కృష్ణ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఇన్ ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి తదితరులు అభినందించారు.



# గుమ్మలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

## ఈ పంట నమోదు ద్వారా ఉచిత పంట బీమా పొందవచ్చు ఏఓ ఉమామహేశ్వరీ

అనంతగిరి అక్టోబర్ 8(మనంన్యూస్) మండలంలో గుమ్మ గ్రామం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రైతులతో పాటు వ్యవసాయ అధికారుల బృందం కలిసి వ్యవసాయ పంట పొలాలను సందర్శనద్వారా పరిశీలించి చీడపీడలను పోషక లోపాలను గమనించి తదనుగుణంగా సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయధికారిణి ఉమామహేశ్వరీ మాట్లాడుతూ అనుబంధ శాఖలోని వివిధ పథకాల గురించి వివరించారు ఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు పొలంలో వేసిన పంటలను ఈ- పంట ద్వారా నమోదు పూర్తిచేసి ఆయా రైతులకు ఈ కేవైసీ చేయడం ద్వారా ఉచిత పంట బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు ఎరువులు, పురుగుమందులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పిచికారి చేయడం ద్వారా పంట పెట్టుబడులు తగ్గించుకోవడంతో పాటు మెరుగైన దిగుబడులు పొందవచ్చని తెలియపరిచారు. అలాగే

పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పశువులకు షెడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా 90% రైతు అందించడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి వి సందీప్ వాస్ తెలిపారు కార్యక్రమంలో అగ్రికల్చర్ సహాయకులు గీత, పశుసంవర్ధక సహాయకులు మోహన్ గ్రామస్తులు పాడి నాగేశ్వరరావు బోయిన దేవుడు పట్టందేముడు రైతులు పాల్గొన్నారు.



# అల్లూరి జిల్లా మన్యంలో మత్యకారులకు కుచ్చుటోపి

చింతూరు మనం న్యూస్ అక్టోబర్ 8: అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు మండలంలో ఇటీవల వచ్చిన వరదలు ప్రజలను తీవ్రంగా నష్టపరిచాయి. వరదల్లో రోడ్డు మార్గాలు నీట మునిగి , ప్రజలు నిత్యావసరాల కోసం ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో, జిల్లా అధికార యంత్రాంగం చింతూరు డివిజన్ లోని మండలాల్లోని మత్యకారుల బోట్లను అద్దెకు తీసుకుని ప్రజలకు సహాయం అందించారు.

తహసీల్దార్ కార్యాలయాల ద్వారా బోట్లను రోజుకు రూ. 2000 చొప్పున అద్దెకు తీసుకుంటామని ప్రకటించినా, వరరామ చంద్రాపురం మండలంలో మాత్రం రోజుకు రూ. 1250 మాత్రమే చెల్లించడం జరిగింది. వీరికి మొత్తం రూ. 26,000 బకాయి ఉండగా, కేవలం రూ. 16,300 మాత్రమే చెల్లించారని మత్యకారులు ఆరోపిస్తున్నారు.

మిగిలిన సొమ్ము కోసం మత్యకారులు చింతూరు ఐటిడిఏ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఏఓ రాజ్ కుమార్ దీనిపై విచారణ చేపడతామని తెలియజేశారు.

ఇక రెండోసారి వరదలకు కూడా నాలుగు మండలాల్లో 13 రోజుల పాటు బోట్లను ఉపయోగించినప్పటికీ, మత్యకారులు ఇంకా తమ బిల్లులు పొందలేదని తెలిపారు.



## మత్యకారులకు న్యాయం చేయాలి

చింతూరు శబరి మత్యకర సంఘం అధ్యక్షుడు యర్రం శ్రీను మాట్లాడుతూ, "మేము తీవ్రంగా కష్టపడి పనిచేసినప్పటికీ, కేవలం రూ. 1250 చెల్లించడం అన్యాయం. వెంటనే బకాయి డబ్బులు చెల్లించకపోతే మత్యకారులు ఉద్యమం చేపడతాం" అని హెచ్చరించారు.

# విద్యుత్ ఉపకేంద్రంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారి ఎం. రమణ ఆకస్మిక తనిఖీ

పెదబయలు సెప్టెంబర్ 08మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో గల విద్యుత్ కార్యాలయం నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఇందులో భాగంగా విద్యుత్ ఉపకార కేంద్రం యొక్క మరమ్మత్తులను పరిశీలించారు, మండలంలో అన్ని గ్రామాల విద్యుత్ సంబంధిత క్రాక్ లైనులను పూర్తిగా బాధ్యత రహితంగా ఎల్లవేళల విద్యుత్ సమస్యపై వెంటనే తీర్చాలని సిబ్బందితో మాట్లాడారు, అనంతరం విద్యుత్ సిబ్బంది ఉపకేంద్రంలో పని చేయుచున్న సిబ్బంది సాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సిస్టమ్ ఆపరేటర్స్ తిరుపతి, సోమ సూర్యుడు లైన్ మెన్ సోమేశ్ ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.





# వేములవలస సమస్యలపై ఎమ్మెల్యే గంటాకు వినతి

భీమునిపట్నం, అక్టోబర్ 8, మనం న్యూస్: మండలంలోని వేములవలస పంచాయతీలో గల సమస్యలపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తో పాటు అధికారులకు స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ వినతిపత్రం అందజేశారు. వేముల వలస సర్వేనెంబర్ 152/1, ఇతర సర్వే నెంబర్ల వద్ద ఇల్లు లేని పేదల కోసం 100 ప్లాట్లతో లేఅవుట్ వేసి మంజూరు చేయగా అప్పటి నాయకుల ప్రలోభాలకు లొంగి అధికారులు కొంతమంది అనర్హులకు కేటాయించారని దీనిపై విచారణ జరపాలని కోరారు. అలాగే వర్షాలు పడేటప్పుడు పూల మార్కెట్ నుండి వర్షపు నీరు గ్రామంలోకి చొరబడి అక్కడక్కడ నిలవ ఉండడంవల్ల దోమలు క్రిమి కీటకాలు చేరి స్థానికులు రోగాల పాలవుతున్నారని సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించి శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని గంటా దృష్టికి తీసుకువచ్చారు. ఆరు లైన్ల రోడ్డుకు పూర్వం లాగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి వ్యవసాయ భూములకు నివాసగృహాలకు వెళ్లేందుకు వీలుగా బ్లాక్ టాప్ రోడ్లు వేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వీటితోపాటు వేములవలస జంక్షన్లో ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, వేములవలస జంక్షన్ బ్రిడ్జి నుండి వెల్లంకి నేషనల్ హైవే16 వరకు మధ్యలో గల రోడ్డులో డివైడర్స్ ఏర్పాటు చేయాలని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్లు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

## శ్రమదానంతో రహదారి నిర్మాణం చేపట్టిన గునసలమ గ్రామస్తులు

**పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.**

ముంచంగిపుట్టు అక్టోబర్ 08(మనం న్యూస్): స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల గడుస్తున్నప్పటికీ గిరిజన గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడంతో శ్రమధానంతో రహదారి పనులు చేపట్టిన గ్రామస్తులు. మండలంలో గల బాబుసాల పంచాయితీ గునసలమ గ్రామస్తులు గాదెలపుట్టు ప్రధాన రహదారి నుండి గునసలమ వరకు సుమారు రెండు కిలోమీటర్లు శ్రమధానంతో రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం గునసలమ గ్రామస్తులు, సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు జీనబంధు పాత్రికేయులతో మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా రహదారి అధ్వానంగా మారి రాకపోకలకు వీలు లేకుండా ఉండటం, అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్తులు అనారోగ్యం గురైనప్పుడు 108 వాహనాలు కూడ గ్రామంలో రాలేని పరిస్థితులో రహదారి మరమ్మతులు పనులు చేపట్టడానికి అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ కనీస స్పందన లేదన్నారు. దీంతో చేసేది లేక గ్రామస్తులు ఏకస్తులై శ్రమధానం చేసి రహదారిపై ఉన్న గోతులను మట్టితో పూడ్చి చదును చేసుకున్న మన్నారు. ఇందులో భాగంగా రహదారిపై పేరుకుపోయిన బురదను, రాళ్లను,రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించమన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కలికంగా ఏర్పాట్లు చేసుకున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి బీటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జె ముకుంద్, స్వామి, గాసి, గంగాధర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్‌కు పట్టుబడ్డ గంజాయి ముఠా

**దువ్వాడ పిఎస్ పరిధి ఓ ఇంటిలో నిల్వ ఉంచిన గంజాయి**

**పట్టుబడ్డ ఏడుగురు నిందితులు, ఒక మైనర్**

**50 కేజీల గంజాయి ఒక ఆటో మూడు మోటార్ సైకిల్ ఆరు సెల్ఫోన్లు స్వాధీనం**



విశాఖ క్రైమ్ బ్యూరో, అక్టోబర్ 8 మనం న్యూస్: దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి, రాజీవ్ నగర్ లో ఒక ఇంటిలో గంజాయి నిల్వ చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దువ్వాడ పోలీసులకు అందిన సమాచారం మేరకు, సదరు ఇంటిపై దాడి చేసి ఏడుగురు నిందితులను ఒక మైనర్ బాలికను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 50 కేజీల గంజాయి, 1 ఆటో , 3 మోటార్ సైకిల్స్, 6 సెల్ ఫోన్లు స్వాధీన పర్చుకుని, నిందుతులను రిమాండ్ కి తరలించారు, మైనర్ బాలికను హోమ్ కి తరలించామని పోలీసులు తెలిపారు. ఒరిస్సా కి చెందిన మహిళలు ఇద్దరు, అల్లూరి సీతారామరాజు జిల్లా కు చెందిన ముగ్గురు నిందితులు, అనకాపల్లి జిల్లాకి చెందిన ఒకరు, ఈస్ట్ గోదావరి, రాజఒమంగి కి చెందిన వారుగా గుర్తించారు.

# చైతన్య నగర్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

విశాఖపట్నం అక్టోబర్ 8 మనం న్యూస్: దేవీ నవరాత్రుల పురస్కరించుకొని విశాఖపట్నం చైతన్య నగర్ లో మేజర్ వడ్లమూడి సుబ్బారావు సుహాసిని దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శనక్కాయల ఉదయ్ శంకర్ వైద్య బృందం సుమారు 160 మంది చైతన్య నగర్ వాసులకు వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరంలో మధుమేహం, రక్తపోటు బ్బాధ్యతల్లో పరీక్షలు చేసి గుర్తించారు. వారికి క్రమం తప్పకుండా హాస్పిటల్ కి వెళ్లి వైద్యం తీసుకోవాలని సూచించారు. శిబిరంలో నరాల బలహీనత బాధితునికి వైద్య సదుపాయం, సహాయం అందించి, ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెలిక్స్ వైద్య కంపెనీ అధినేత సాయి మందులు అందజేశారు.

అలానే క్యాంపులో డాక్టర్ పెద్దమల్ల జయ ప్రియాంక, డాక్టర్ భావన, రాఘవ పాల్గొని తమ వంతు సాయాన్ని అందజేశారు.



# ఇవాళ కార్మిక శాఖ మంత్రి చింతూరు పర్యటన

**వరద బాధితులకు జమల్ఖాన్ ట్రస్ట్ సహకారం**

చింతూరు, మనం న్యూస్, అక్టోబర్ 8: చింతూరు ప్రాంతంలోని వరదల బాధితులకు అండగా నిలిచేందుకు మరియు వారికి భరోసా కల్పించేందుకు జమల్ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు గృహ నిర్మాణ సామాగ్రి వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని ఆహ్వానించారు, బుధవారం ఉదయం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు . ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం పేద ప్రజలకు జీవనోపాధి కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వరదల వల్ల ఇళ్లు కోల్పోయిన వారిని మనం మళ్లీ గృహనిర్మాణ సామాగ్రితో ఆదుకోవడం అనేది సాంఘిక బాధ్యత. అందువల్ల, ఈ కార్యక్రమాన్ని టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వంలో విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున జన సమీకరణ జరగాలి" అని అన్నారు. మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ ఈ కార్యక్రమానికి అంగీకరించి రావడమే ఎంతో స్ఫూర్తినిచ్చింది అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఆయన ముందుకు రావడం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడానికి ఇది మంచి ప్రేరణ అవుతుంది" అని అన్నారు. కార్యక్రమానికి ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై, తమ సహకారం అందించాలని కోరారు.



# మండలంలో ఈ నెల 14 నుండి పల్లెపండగ వారోత్సవాలు

**ఎంపీడీఓ ఏవివి కుమార్**

అనంతగిరి అక్టోబర్ 09 ( మనంన్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అక్టోబర్ 14 నుండి 21 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రతి గ్రామ పంచాయతీలలో రహదారులు సిసిరోడ్లు బీటి రోడ్లు పండ్ల తోటలు పెంపకం ,గోకులాలు, ట్రెంచ్లు, మొదలగు పనులను గుర్తించి గ్రామపంచాయతీ ఆమోద తీర్మానంచేయాలని తీర్మానం చేసిన పనులను జనవరి నెలలో పూర్తి చేయలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారన్నారు.తదుపరి గ్రామ సభల్లో గుర్తించిన పనులను ప్రారంభించాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి రూ,4,500 కోట్ల నిధులను మంజూరు చేసిందని రూ,300 కిలోమీటర్లు సిసి రోడ్లు,500 కిలోమీటర్లు తారు రోడ్లు వేసుకోవచ్చని ఉప ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధిహామీ అధికారులు ఏపీ డి పవన్ , ఏపీవో నాయుడు టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సి సి రోడ్డు డ్రైనేజీ, నిర్మాణం వెంటనే చెయ్యాలి



పెదబయలు సెప్టెంబర్ 08మనం న్యూస్ : లక్మి పేట పంచాయతీ కొదువలస గ్రామానికి పిఎం జన్మాన్ అవాస్ యోజన్ పథకం క్రింద తారు రోడ్డు నిర్మాణం వెంటనే చెయ్యాలి. గ్రామానికి సి సి రోడ్డు డ్రైనేజీ, నిర్మాణం వెంటనే చెయ్యాలి. అల్లూరి జిల్లా పెదబయలు మండలం లక్మీ పేటపంచాయతీ కొదువలస పీవీ టీజీ గ్రామానికి పిఎం జన్మన్ యోజన పథకంలో పివిటిజి లందరికీ ఇల్లులు,గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలీ. కొదువలస గ్రామ శాఖ కొర్ర నర్సయ్య అధ్యక్షన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లోసురేంద్ర గ్రామంలో సందర్శించి ఆయన మాట్లాడుతూ రోడ్డు గత భారీ తుపాన్ లో కొట్టుకు పోయినది రోడ్డు గ్రామంలో అనారోగ్యం వచ్చినా అంబులెన్సు రాని పరిస్థితి ఏర్పడింది గ్రామానికి నిత్య అవసర వస్తువులు తీసుకుని వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది కావున తక్షణమే పిఎమ్ జన్మన్ యోజన పథకం క్రింద గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం వెంటనే చెయ్యాలని గ్రామానికి ఫివిటిజి అధివాసులందరికి ఇల్లులు మంజూరు చేయాలని గ్రామానికి మౌలిక వసతు లైన మంచినీరు ,రోడ్లు,డ్రైనేజీ ,సి సి రోడ్డు నిర్మాణం వెంటనే చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కె.సర్బన్న ఏస్, నాగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి శ్రీనివాస్

పెదబయలు సెప్టెంబర్ 08మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం అరడ కోట సచివాల పరిధిలోగల తోటల గొంది గ్రామంలో సీకరీ సచివాలయం లోని వేలపాలెం గ్రామంలో లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడతు . వరి పంటలో రసాయన ఎరువులు వాడకం నిషేధించడం,జీవన ఎరువులు వాడకం పెంచడం...అంతరించి పోతున్న చిరు ధాన్యాలు సామ,ఆంద్రూ కొర్ర,వంటి వాటి పంట లను పెంచడం..

మీద రైతులకు వివరించి చెప్పారు .భూసార పరీక్షా ఉపయోగాలు...అందరూ మట్టి నమూనాలు సేకరించి ఇవ్వాలి అని వాటిని పరీక్షా కేంద్రం నకు పంపి సమగ్ర విశ్లేషణ రిపోర్ట్ రైతుల మొబైల్ ఫోన్ కు తప్పక పంపడం జరుగుతుంది అని తెలియ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి తోట్లగొంది గ్రామ ఎంపీటీసీ ఆనందరావు సభ్యులు, సీకరీ గ్రామ సర్పంచ్ ,వైస్ సర్పంచ్ ,ఎంపీటీసీ సభ్యులు అధిక సంఖ్యలో రైతులు ,గ్రామ వ్యవసాయ సహాయకులు చెండా గౌతమి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం



భీమునిపట్నం, అక్టోబర్ 8, మనం న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కృష్ణా కాలనీ కొండపై ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి మహాలక్ష్మి అలంకారంలో మహిళలచే కుంకుమ పూజలు జరిగాయి. అనంతరం శ్రీ లలితా హెూమం చేశారు. ఈ నవరాత్రుల లో భాగంగా ప్రతి రోజు మధ్యాహ్నం12:30 నుండి భక్తులకు నారాయణ సేవ జరుగుతుందని ఆలయ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రేలంగి పెదబాబు, కే.ముత్యాల రావు, ఎం.సత్యానందం,



గాడు ఆనంద్, మొకర శంకర్, కే.సన్నిబాబు, రామారావు, ఆలయ అర్చకులు అప్పలచార్యులు పాల్గొన్నారు.

# నాగవంశ సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



భీమునిపట్నం, అక్టోబర్ 08, మనం న్యూస్: భీమిలి నాగవంశీయుల కుల దైవం శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద నాగవంశం రాష్ట్ర అధ్యక్షుడు, ఆలయ ధర్మకర్త, మరిడిమాంబ అమ్మవారి ఉత్సవ గౌరవ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాళ్ళవీధి, నల్లివీధి, అప్పికొండ వీధి, కొంకివీధి, గాడువీధి, కృష్ణాకోలని ఆరు వీధులు యొక్క నాగవంశీయుల కార్యవర్గాన్ని, సభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు సంఘం గౌరవ అధ్యక్షులుగా, భీమిలి నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా కంటుభుక్త ముత్యాలరావు, ఉపాధ్యక్షులుగా అప్పికొండ నూకరాజు, జనరల్ సెక్రటరీగా గాడు సన్యాసి నాయుడు, జాయింట్ సెక్రటరీ గా లచ్చుబుగత గణపతిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కనకల సన్నిబాబు, కోశాధికారిగా సంకురుబోతు సూరిబాబు, కో-ఆర్డినేటర్ కనకల అప్పలనాయుడు, ఎకౌంట్స్ అండ్ రికార్డ్ సెక్రటరీ గా కాళ్ళ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ కాల పరిమితి 2 ఏళ్ళు కాగా కమిటీని జె.ఎ.సి.కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు.

# ఎమ్మెల్యే గంటాకు అమ్మవారి సారె ప్రసాదాన్ని అందజేసిన బంగారు అశోక్ కుమార్

భీమునిపట్నం, అక్టోబర్ 8, మనం న్యూస్: భీమిలి నియోజకవర్గం, ఏడవ వార్డు, మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి సారె ప్రసాదాన్ని మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రి మహెూత్సవాలు జరుగుతున్న తీరును ఎమ్మెల్యే గంటా అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి శోభాయాత్రను అత్యంత వైభవోపేతంగా నిర్వహించినట్టు ఆలయ నిర్వాహకులు అశోక్ కుమార్ ఎమ్మెల్యే గంటాకు వివరించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రతి ఏటా అత్యంత వైభవంగా దసరా మహెూత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యేకు తెలిపారు.

